సూర్యాపేట జిల్లా పోలీసుల పనితీరు భేష్

మల్టీ జోన్ - II ఇన్చార్జి ఐజిపి శ్రీ తఫ్సీర్ ఇక్బాల్

విశ్వంభర, సూర్యాపేట: జిల్లాల సందర్శనలో భాగంగా బుధవారం మల్టీజోన్ టు ఇన్చార్జి ఐజిపి శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపిఎస్ సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు గౌరవ వందనంతో స్వాగతం తెలిపి పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగినది. అనంతరం సమావేశ మందిరం నందు ఎస్పీ తో కలిసి సిఐలు డీఎస్పీల తో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా భౌగోళిక పరిస్థితులు, జిల్లాలో ఉన్న ప్రముఖ ప్రాంతాలు, ప్రముఖ వృత్తులు, జనాభా, రాజకీయ పరిస్థితులు, ఈ సంవత్సరంలో నమోదైన నేరాలు వాటి తీరుతెన్నులు, నేరాల నివారణలో జిల్లా పోలీసు ప్రణాళిక, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరపటానికి తీసుకోబోతున్న చర్యలు, పోలీసు ప్రజా భరోసా, ప్రజా అవగాహన చైతన్య కార్యక్రమాలు, కళాబృందం, షీ టీమ్స్, భరోసా టీమ్స్ మొదలగు అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ నరసింహ ఇన్చార్జ్ ఐజిపికి వివరించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు సలహాలు ఇన్చార్జి ఐజిపీ అందించారు. ఈ సందర్భంగా తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్ మాట్లాడుతూ నేరాల నివారణలో ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, కేసుల దర్యాప్తులో నైపుణ్యం చూపాలని ఆదేశించారు. నేరాల నివారణకు ముందస్తుగా పని చేయాలి, క్షేత్ర స్థాయిలో సంచారం సేకరించాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించడానికి సిద్దంగా ఉండాలి అని అన్నారు. సమస్యాత్మక విషయాలపై దృష్టి పెట్టాలి, గ్రామ పోలీసు అధికారిని యాక్టీవ్ చేసి గ్రామాల్లో సమస్యలపై దృష్టి పెట్టాలి. చిన్న సమస్యలు కొన్ని సందర్భాల్లో తీవ్ర సమస్యగా మారుతాయి ఇలాంటి వాటిని ఆదిలోనే పరిష్కరించాలి అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల ను చైతన్య పరిచి రక్షణ కల్పించాలి. డ్రగ్స్ లాంటి వ్యసనాలకు లోనూ కాకుండా నిఘా ఉంచాలి, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ జరగకుండా విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలి. పిల్లల అక్రమ రవాణా జరగకుండా చూడాలి, బాలకార్మిక వ్యవస్థ ను సమూలంగా నిర్మూలించాలి, జిల్లా యంత్రాంగం వారితో సమన్వయంగా పని చేయాలి అని కోరారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆదేశాలను జిల్లాలో అమలు చేస్తామని ప్రోయాక్టివ్ గా పని చేస్తూ నేరాలను నివారించడంలో బాగా కృషి చేస్తామని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పటిష్టంగా పనిచేసే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, AR అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ DSP ప్రసన్న కుమార్, కోదాడ డివిజన్ DSP శ్రీధర్ రెడ్డి, AR DSP నరసింహ చారి, AO మంజు భార్గవి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, రజిత రెడ్డి, IT కోర్ RSI రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

మేడిపల్లి నూతన ఎస్ఐగా మాడ శ్రీధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

విశ్వంభర, మేడిపల్లి : జగిత్యాల్ జిల్లా మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా మాడ శ్రీధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని, అందుకు సహకరించాలని ప్రజలను కోరారు. అలాగే అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బిఎల్వోఓల శిక్షణకు హాజరైన ఆర్డీవో వాసు చంద్ర

విశ్వంభర, పరిగి: ఓటరు జాబితా తప్పులు లేకుండా పకడ్బందీగా తయారు చేయడంలో బూత్ లెవెల్ అధికారుల సేవలు కీలకమని రెవెన్యూ డివిజన్ అధికారి వాసు చంద్ర అన్నారు. మంగళవారం పరిగి పట్టణంలో బి ఎల్ వోల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసు చంద్ర మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి తప్పుల్లేని ఓటర్ జాబితా రూపొందించుకోవడం చాలా అవసరం అన్నారు. అందుకు బూత్ స్థాయిలో బిఎల్ఓ లది కీలకపాత్ర ఉంటుందని ఇంటింటికి తిరిగి పూర్తి వివరాలు తగిన ఆధారాలతో సేకరించాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తాసిల్దారులు అనిల్ బాబు, నవీన్ రెడ్డి, బి ఎల్ ఓ సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల మద్దతుగా సిఐటియు

విశ్వంభర, ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ బ్రూక్ బాండ్ వెంచర్ లో జరిగిన మున్సిపల్ కార్మికుల దేశ వ్యాప్త సమ్మె విజయవంతంగా ముగిసింది ఈ సమ్మెలో సిఐటియు ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు ముందుగా జోడిమెట్ల నుండి బైకు మరియు కార్లతో పెద్ద ర్యాలీగా సిఐటి నాయకులు చింతల యాదయ్య సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ సబితా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు కే జయచంద్ర సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎన్ సృజన మాట్లాడుతూ కేంద్రంలోనిబిజెపి ప్రభుత్వం 29 లేబర్ కోర్టులను నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికులను అనేక కష్టాలకు గురి చేస్తున్నారు ప్రతి కార్మికుడికి 26 వేల రూపాయలు కనీస వేతన ఇవ్వాలని ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని గత గ్రామ పంచాయతీ కార్మికులకు మున్సిపల్ జీతాలు ఇవ్వాలని గత ఎనిమిది నెలల నుంచి ఏరియల్ ఇవ్వాలని వారు కోరారు మధ్యాహ్న భోజన కార్మికులకు వెంటనే బిల్లులు ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ పని భారం తగ్గించి వారికి 26 వేల జీతం ఇవ్వాలని వాళ్లు మద్దతుగా నిలిచారు.

లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం

విశ్వంభర, సూర్యాపేట: లయన్స్ క్లబ్ అఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారు రత్నపురం లో బుధవారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో 10 మంది ని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్, ఆర్గనైసింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, ట్రెసరర్ చిలుముల శ్రీనివాస రెడ్డి, మేనేజర్ తల్లాడ మల్లికార్జున్, డాక్టర్ క్రాంతి, విజన్ టెక్నాషియన్ బంగారు స్వాతి, క్యాంపు ఇంచార్జి వీరేంద్ర చారీ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

విశ్వంభర, ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం బోడుప్పల్ కు చెందిన వ్యక్తి బుర్ర గౌతమ్, 23 బ్లాంకెట్ డెలివరీ బాయ్ మరియు అన్నబోయిన కిరణ్ కుమార్, 29 , టైల్స్ వర్కర్, ఘట్కేసర్ నివాసి ఇద్దరు లింగాలకుంట, ఘట్కేసర్ లో అనుమాన స్పందంలో 330 గ్రాములు గంజాయి ఉండడంతో ఘట్కేసర్ పోలీస్ సిబ్బంది అతనిని అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఆ వ్యక్తులను కోర్టులో హాజరు పరిచారు.

స్వచ్ఛ భారత్‌లో ఇమాంపేట గురుకుల పాఠశాల

విశ్వంభర, సూర్యాపేట: స్వచ్ఛభారత్ లో భాగంగా ఇమాంపేట గురుకుల పాఠశాలలో మొక్కలు నాటిన హెచ్ పీ సీ ఎల్ డి జిఎం అంకయ్య మరియు పాఠశాల సిబ్బంది హెచ్ పీ సీ ఎల్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా హెచ్ పి సి ఎల్ వారు విద్యార్థులకు డ్రాయింగ్ మరియు ఎక్స్ఫరిమెంట్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ సందర్భంగా మేనేజర్ అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని చెప్పారు.

ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల్లో ఆనందం కనిపిస్తోంది

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశ్వంభర, పుట్టపర్తి : కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.15వేలు తల్లి ఖాతాలో జమ చేశామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి లో ఇంటింటికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వెల్లడించారు. ఎనుములపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి పొందిన విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, జగన్ పాలనలో ఇంట్లో చదివే ఒక విద్యార్థికి మాత్రమే అమ్మబడి పథకం ద్వారా డబ్బులు ఇచ్చారని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు చొప్పున వారి తల్లి ఖాతాలో డబ్బులు జమ చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాదిలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. జగన్ హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో 50 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గురువారం విచ్చేస్తున్నారని వారికి ఘనంగా స్వాగతం పలికేందుకు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అమగొండ పాళ్యం లో ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. వైసీపీ నుంచి 25 కుటుంబాలు టీడీపీలోకి చేరిక టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.పుట్టపర్తి మండలం అమ గొండ పాల్యం పంచాయతీలో ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు ద్వారా వెల్లడించారు. అమగొండ పాళ్యం పంచాయతీకి బుధవారం విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలు వాయిస్తూ టపాసులు కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టిడిపి మండల కన్వీనర్ కొండూరు విజయ్ కుమార్ టిడిపి సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి ,ఆదినారాయణ రెడ్డి , కృష్ణ, బాబు , సర్పంచ్ శ్రీనివాసులు ,గంగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాకే శ్రీనివాసులు వెంకటరెడ్డి లక్ష్మీనారాయణ వెంకటరమణ చెన్నకేశవులు రమేష్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలి

విశ్వంభర, సూర్యాపేట: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రం లో ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన నల్లాల బావి, వాణిజ్య భవన్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది.. అనంతరం కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎం రాంబాబు అధ్యక్ష వహించగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు, IFTU జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఎఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్,INTUC జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడారు,TUSI జిల్లా కార్యదర్శి గొడ్డలి నర్సన్నలు మాట్లాడారు ..ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడలు రద్దు చేసేంత వరకు సమర శీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ర్యాలీలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి, రైతు సంఘాల కన్వీనర్ ఎం డేవిడ్ కుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా దివాళా తీయించి కంపెనీ వ్యవసాయాన్ని తిప్పి కొట్టిన చరిత్ర కార్మిక, కర్షక సంఘాలకు ఉందన్నారు.

కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కోట గోపి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, గొర్ల మేకల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వీరబోయిన రవి, ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి భాస్కరమ్మ గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగూరి గోవింద్, పెయింటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాముల ఉపేందర్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు దశరథ, ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత,భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు టైసన్ శ్రీను, నాగిరెడ్డి శేఖర్, కృష్ణ రెడి , తదితరులు పాల్గొన్నారు.

4 కోడ్‌లను రద్దు చేయాలి

విశ్వంభర, హైదరాబాద్ : జాతీయ సమ్మె పిలుపు మేరకు బుధ వారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఆఫీసు ట్యాంక్‌బండ్ వద్ద జాతీయ కార్మిక సంఘాల నాయకత్వాన సుమారుగా 1500 మున్సిపల్ శానిటేషన్, మలేరియా కార్మికులు, హెచ్ఎండిఎ కార్మికులు, మున్సిపల్ సూపర్‌వైజర్లు అందరూ ధర్నా నిర్వహించటం జరిగింది. 4 కోడ్‌లను రద్దు చేయాలని, గతంలో స్వాతంత్ర్య పూర్వం కార్మికులు పోరాట ఫలితంగా వచ్చిన చట్టాలను యధావిధిగా కొనసాగాలని 44 చట్టాలు ఉండాలని, 4 కోడ్‌ల వల్ల కార్పొరేట్ శక్తులకే అనుకూలమైన విధంగా ఉన్నది. ఈ కోడ్‌లు అంబానీ, ఆదానీ భారతదేశ కుబేరులకే అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. బిజెపి ప్రభుత్వం కార్మికులకు ఒక్కరోజు కూలీ రూ.178లు ఇవ్వడమైనేది చాలా సిగ్గుచేటు. బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నందువల్ల ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద నిరసన తెలిపినారు. ఈ సందర్భంగా ఎఐటియుసి మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పీఆర్సీ వెంటనే ప్రకటన చేయాలని, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు ఆదిల్ షరీఫ్ నగర అధ్యక్షులు మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు కలిసిరావాలని, ఎస్ఎఫ్ఎలు కూడా ఉద్యమాలలో పాల్గొనాలని కోరినారు. హెచ్ఎంఎస్ రెబ్బరామారావు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మలేరియా కార్మికులకు సెలవులు కూడా ఇస్తలేరు సిబ్బందిని పెంచాలని కోరినారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలు చేయాలని కార్మికులు, కార్మిక సంఘాలు ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఎం.మద్దిలేటి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జిహెచ్ఎంసి అధ్యక్షులు జి.యాదయ్య, కార్యదర్శి కె.కుమార్, లడ్డులాల్, ఎస్ఎఫ్ఎ నర్సయ్య, సిఐటియు విఠల్, మల్లేష్, దశరథ్, హెచ్ఎంఎస్ అంజద్, శ్రీను, ఐఎన్‌టియుసి ఆదిల్‌షరీఫ్‌తో పాటు జిహెచ్ఎంసి నాయకులు పాల్గొన్నారు.

వావిలాలలో సెంట్రల్ టీం పర్యటన

విశ్వంభర, నెల్లికుదురు: మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం వావిలాల గ్రామంలో సెంట్రల్ అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో భాగంగా సెంట్రల్ టీం బుధవారం పర్యటించింది. గ్రామంలోని అంగన్వాడి సెంటర్స్, స్కూల్,గ్రామపంచాయతీ, ఆలయాలు,సెక్రిగేషన్ షెడ్డు, ఇంకుడు గుంతల నిర్మాణం,స్వచ్ఛభారత్ యొక్క అమలు విధానంపై ఆరా తీసి సర్వే నిర్వహించారు. అంతకు మునుపు ఇన్చార్జ్ ఎంపీడీవో బానోతు పద్మ సెంట్రల్ టీం కు సత్కారం చేసి స్వాగతం పలికారు.కార్యక్రమంలోరాష్ట్ర కోఆర్డినేటర్ గద్దల సురేష్ ,సూపర్వైజర్ బి మధుకర్,రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ ఎస్ రవిచంద్ర,డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు,ఎంపీడీవో ఇన్చార్జి బానోత్ పద్మ,జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ డిస్టిక్ కోఆర్డినేటర్లు శ్రవణ్, రవికుమార్,ఎంఈఓ రాందాస్ స్కూల్ యాజమాన్యం అంగన్వాడి టీచర్లు పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

గల్లీ లీడర్‌లా మాట్లాడొద్దు

విశ్వంభర, సిద్దిపేట : మాజీ మంత్రి కేటీఆర్ గల్లీ లీడర్‌లా మాట్లాడొద్దని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. ధనిక రాష్ట్ర తెలంగాణను అప్పులకుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అత్తు ఇమామ్ మాట్లాడారు. రైతుల సంక్షేమం గురించి చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి విసిరన సవాల్‌ను కేటీఆర్ స్వీకరించాలని డిమాండ్ చేశారు. ప్రజలు పదేండ్లు అధికారమిస్తే అంతులేని అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, యువజన పట్టణ అధ్యక్షుడు గయాజుద్దీన్, స్టేట్ మైనార్టీ కార్యదర్శి హర్షద్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సలీం, ఉపాధ్యక్షుడు ఫయాజ్, పప్పు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశ్వంభర, హైదరాబాద్ : అంబర్ పెట్ డివిజన్ న్యూ పటేల్ నగర్ లో 4 లక్షల రూపాయల నిధులతో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన అంబర్ పెట్ నియోజక వర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , అంబర్ పేట కార్పొరేటర్ ఈ విజయ్ కుమార్ గౌడ్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి న్యూ పటేల్ నగర్ లో పర్యటించడం జరిగింది .స్థానిక బస్తీ ప్రజలు స్థానికంగా ఉన్నటువంటి సమస్యలు వీధి దీపాల సమస్య,వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లడం వలన తరచూ ప్రమాదాలు అవుతున్నాయని కావున స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించాలనీ,అలాగే సివరేజి పనులు ముగిసిన వెంటనే నూతన సీసీ రోడ్డు ఏర్పాటు చేయించ వలసిందిగా తెలియజేశారు, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో AE ప్రదీప్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లు రమేష్,దుర్గ,విద్యుత్ సిబ్బంది సాయి,బిఆర్ఎస్ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు లవంగం ఆంజనేయులు, పలువురు భారాస కార్య కర్తలు, మహిళా నాయకులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి చంద్రబాబు



విశ్వంభర, పుట్టపర్తి : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు.పుట్టపర్తి మున్సిపాలిటీ లో పనిచేస్తూ ఐదేళ్ల క్రితం మృతి చెందిన పారిశుధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ద్వారా కారుణ్య నియామకాలు కింద ఆప్కాస్ సంస్థ ద్వారా పుట్టపర్తి కి చెందిన 5 మంది ఒప్పంద పారిశుధ్య కార్మికులకు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఇది పేదల ప్రభుత్వమని కొనియాడారు. కర్షక కార్మికుల పక్షపాతిగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. పేదల కుటుంబాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగులు నింపుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో కార్మికులకు ఉద్యోగులకు కర్షకులకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ఐదేళ్ల కిందట పుట్టపర్తి మున్సిపాలిటీలో మృతి చెందిన పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేదని ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు మంది పారిశుద్ధ కార్మికులకు కారుణ్య నియామకాల కింద ఒప్పంద ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. అనంతరం కారుణ్య నియామకం కింద లక్ష్మీదేవి ,నాగలక్ష్మి ,శివలీల సాయి కృష్ణ ,రామాంజనేయులు కు ఒప్పంద ఉద్యోగ నియామక పత్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, కూటమి పార్టీల నాయకులు గంగాధర్ నాయుడు, రామారావు, సోమ కోటి ఆదినారాయణ ,పుట్టపర్తి టిడిపి మండల కన్వీనర్ విజయ్ కుమార్ ,మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి , మాజీ జడ్పిటిసి శ్రీరామ్ నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య ,ముమ్మినేని వెంకట రాముడు ,శ్రీరాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్లచట్టాల అమలుకు నిరసనగా బుధవారం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో సమ్మెలో పాల్గొన్న కార్మికులు.

- విశ్వంభర, కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిల